2. రొమ్ములను జేతు లుంచుచు – [1]చింత – గ్రమ్మి [2]నిట్టూర్పు లిచ్చుచు = [3]కొమ్మలట [4]నిల్పు – బొమ్మలన [5]చేష్ట – లిమ్ముచెడి [6]యబ్బు – రమ్ముతో నిల్చి ॥చేడియలు॥

## 201 యేసు శాంతికరుడు

రా – శ్యామ (చాయ : శాంతము లేక) తా – ఆది

కలవరి మెట్టపై – కలవర మెట్టిదొ – [7]సిలువెటులోర్చితివో – పలుశ్రమ లొందినీ – ప్రాణము బెట్టితి ॥కల॥

1. తులువలుజేరినిన్ – తలపడి మొత్తిరో – అలసితి సొలసితి – నాత్మను గుందితి ॥కల॥
2. పాపులకొరకై – ప్రాణముబెట్టితి – ప్రేమ ది యెట్టిదో – నామదికందదు ॥కల॥
3. దారుణ పాప – భారము మోసితి – దీనుల – రక్షణ దానమైతివి గద ॥కల॥
4. జనకున భీష్టమున్ – జక్కగ దీర్చితి – జనముల బ్రోవనీ – జీవము నిచ్చితి ॥కల॥
5. శాంతిని గోరి ది – శాంతముల్దిరిగిన – భ్రాంతియె గాని వి – శ్రాంతెవరిత్తురు? ॥కల॥

– చెట్టి భానుమూర్తి

## 202 సిలువ ధ్యానము

రా – సురటి తా – ఆది

కల్వరి గిరిజేరు మనసా – సిల్వ సరస ॥కల్వరి॥

1. సిలువపైన జూడు మదేమి శ్రీ కరుడు ప్రభుయేసు స్వామి = తలను ముండ్ల కిరీటంబదేమి తరచి చూడుమీ ॥కల్వరి॥
2. పరులకుపకారంబు సల్ప – ధరను వెలసిన వరపాదముల = కఱకు మేకులు గొట్టెద రేల – కరుణాలవాల ॥కల్వరి॥

---

[1]దుఃఖముచేత నిండుకొని. [2]ఉస్సురనుచు. [3]స్త్రీలు [4]నిలువబెట్టిన [5]బొమ్మలవలె కదలమెదలక [6]ఆశ్చర్యముతో. [7]శ్రమలు.



3. కరముపట్టి దరిని జేర్చి – వరములిడి దీవించిన యా = కరుణగల చేతులలో చీల – గుచ్చెద రేల ॥కల్వరి॥
4. ప్రేమ, కృప, నిర్మలత్వమును – నీమమును గల మోముపైన = పామరులుమి వేసెదరేల – పాటించరేల ॥కల్వరి॥
5. ఘోర యాతనలును నీదు – క్రూరమరణము చూడ గుండె = నీరు నీరైపోవదె దేవ – క్రూరునికైన ॥కల్వరి॥
6. పాపమేమిచేసి యెరుగవు – పావన పరమదేవుడవు = ఓ పరాత్పర నీకేమి యింత – ఉత్కట బాధ ॥కల్వరి॥
7. స్వామి మాకై పూటపడను నీ – ప్రేమయే కారణము నిజము = భూమి యది గుర్తింపగ నిమ్ము – పూజ్యుండ దేవ ॥కల్వరి॥
8. పావనాత్మ నీవు జావ – పాపి కబ్బును నిత్యజీవ = మావచన సత్యంబు దెల్పుము – మానవాళికిన్ ॥కల్వరి॥
9. సిలువ దరికాకర్షించుము – ఖలుడను ఘోరపాపిని = కలుషములు విడ శక్తినీయుము – సిలువ ధ్యానమున ॥కల్వరి॥

– పంతగాని పరదేశి

## 203 సిలువమోయు యేసు

రా – ముఖారి (చాయ: కలుగును గాక) తా – చాప్

ఎందుఁబోయెదవో – హా ప్రభురాయ ఎందుఁబోయెదవో = ఎందుఁ బోయెదవయ్య – యీ దుర్మానవశ్రేణి – బొందఁదగిన భరంబుఁ బూని రక్షక నీవు ॥ఎందు॥

1. వడగాలిలోను – నీ నెమ్మోము – వాడికందఁగను – నొడలఁ జెమటయు నీరు – నొడిసివర దయై పార – నడుగులు తడఁబడ – నయ్యా యిప్పుడు నీవు ॥ఎందు॥
2. మూఁపుపై సిలువ శత్రు స – మూహముల్ నడువఁ = కాపు ప్రచండమౌ కారెండ కాయఁగ – నేపున నా పాప – మీ పాటు పెట్టఁగ ॥ఎందు॥